

రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, వేదికపై ఎంపీ సురేశ్‌రెడ్డి




గణేశ్‌గుప్తాకు మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న ముదిరాజ్ నాయకులు

# పెద్దమ్మ తల్లి దీవెనలతో సేవచేస్తా

## మరోసారి ఆశీర్వదించండి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల ప్రచారం



కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న గణేశ్‌గుప్తా

ఖలీల్‌వాడి, అక్టోబర్ 27 : నిజామాబాద్ నగరాన్ని పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదిస్తే ప్రజలకు మరింత సేవచేస్తానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల కోరారు. నగరంలోని 35, 36 డివిజన్ల పరిధిలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. హమాల్‌వాడీ, నామ్‌దేవ్‌వాడలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను ఓటర్లకు వివరించారు. ప్రచారంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సూదం రవిచందర్, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్, బొబ్బిలి మురళి, ధాత్రిక పరమేశ్వర్, ఎర్రం గంగాధర్, కరిపె రాజు, మాదని శ్రీధర్, ఆర్ఎల్ నరసింహ, కోవూరి జగన్, చిదుర శ్రీను, అరవిందసింగ్ పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి, అక్టోబర్ 27 : నిజామాబాద్ నగరంలో ప్రతి కులసంఘానికీ నిధులు మంజూరు చేశామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలకు మరింత సేవ చేస్తానన్నారు. శుక్రవారం నగరంలోని విజయలక్ష్మి గార్డెన్‌లో ముదిరాజ్, శ్రావ్య గార్డెన్‌లో రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో బిగాల పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్‌ల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నగరంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. నాగారం ప్రాంతంలో ముదిరాజ్‌ల ఆరాధ్యదైవమైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని రూ. 50 లక్షలతో నిర్మిస్తున్నామని చెప్పారు. గోనెరెడ్డి సంఘానికి రూ. 25లక్షలు మంజూరు చేశామన్నారు. వివిధ కమిటీల్లో రెడ్లకు ఉన్నత పదవులు కట్టబెట్టినట్లు తెలిపారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఐక్యంగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు గణేశ్‌గుప్తాకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేసిన కాపీని ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి, నగర మేయర్ దండు నీతూకిరణ్, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే షకీల్

# బీజేపీ, కాంగ్రెస్‌ను తరిమి కొడదాం

### బోధన్ ఎమ్మెల్యే షకీల్

రెంజల్, అక్టోబర్ 27 : బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు సంక్షేమ పథకాలు అందక, అభివృద్ధి కార్యక్రమాలు లేక గోసడుతున్నారని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, ఉచిత విద్యుత్ అందక భూములు బీడుగా మారాయని తెలిపారు. అలాంటి పార్టీలు ఇక్కడ ఓట్లడిగేందుకు వస్తున్నాయని, వాటిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మండలంలోని సాటాపూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బోధన్ ప్రాంతం గంగా జమునా తెహజీబ్‌లా ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని తెలిపారు. మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే కొత్త పథకాలు రానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా షకీల్‌ను గెలిపించుకుంటామని కార్యకర్తలు ముక్తకంఠంతో తెలిపారు. సర్పంచ్ వికార్‌పాషా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి, ఉపాధ్యక్షుడు హాజీఖాన్, సర్పంచులు ఖలీంబేగ్, రమేశ్‌కుమార్, గణేశ్‌నాయక్, సాయిలు, విండో చైర్మన్లు ఇమ్రాన్‌బేగ్, మొహినుద్దీన్, ఎంపీటీసీలు హైమద్, అసద్‌బేగ్, మైనారిటీ జిల్లా నాయకుడు రఫీక్, గోపాల్‌రెడ్డి, నందకుమార్, మండల నాయకులు రాఘవేందర్, నర్సయ్య, సాయిరెడ్డి, లింగం, కాశం సాయిలు, మౌలానా, కిష్టయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత

# మాటలు నమ్మొద్దు

- అన్నపూర్ణమ్మ అంటే నాకు గౌరవముండేది..
- పదవి కోసం దిగజారి మాట్లాడుతున్నరు
- కరోనా కష్టకాలంలో ఎక్కడికి పోయారు?
- తల్లి ఒడిలో బిడ్డ పదిలం..కేసీఆర్ పాలనలో తెలంగాణ పదిలం
- అభివృద్ధి చేసినవారెవరో ఆలోచించి ఆశీర్వదించాలి
- బీఆర్‌ఎస్ సైనికులు ప్రతి గడపకూ వెళ్లి ఓట్లడగాలి
- ముప్కాల్, మెండోరా మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి వేముల



సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

మెండోరా/ముప్కాల్, అక్టోబర్ 27 : ఎన్నికలు రాగానే కొందరు ఊళ్లమీద పడి లేనిపోని ఆరోపణలు, మభ్యపెట్టే హామీలు గుప్పిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ప్రశాంత్ రెడ్డి సూచించారు. సంక్షేమం కోసం కేసీఆర్ ఆరాటపడుతుంటే అధికారం కోసం కాంగ్రెస్, బీజేపీలు వెంపర్లాడుతున్నాయని మండిపడ్డారు. పుట్టిన బిడ్డ.. తల్లి ఒడిలో పదిలంగా ఉన్నట్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ పాలనతో పదిలంగా ఉన్నదని పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్, మెండోరా మండలాల బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని శుక్రవారం ఆయా మండలాల్లో నిర్వహించగా, రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డితో కలిసి మంత్రి హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తన బలం, బలగం కార్యకర్తలేనని, తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనన్నారు. రెండు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే 90శాతం ఓట్లు కారు గుర్తు వచ్చినట్లేనన్నారు. ప్రతి కార్యకర్త కథనాయకుడి పాత్ర పోషించాలన్నారు. బీఆర్‌ఎస్ సైనికులు ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారుల ఓటు అడగాలని పిలుపునిచ్చారు. అన్నపూర్ణమ్మ అంటే తనకు అపార గౌరవముండేదని, కానీ కొడుకులాంటి వాన్ని అని కూడా చూడకుండా పదవి కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడుతన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వయస్సు, స్థాయిని మరిచి దిగజారి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నదన్నారు. గంజాయిని అరికట్టిన తనపై నిందలు వేయడం తగునా అని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. అప్పుడు ఏమీ చేయనోళ్లు ఇప్పుడు వచ్చి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేసిన వారెవరో ప్రజలే ఆలోచన చేసి ఆశీర్వదించాలన్నారు.

ముప్కాల్, మెండోరాను మండలాలుగా ఏర్పాటు చేసుకొని రూ. వందల కోట్లతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. సెంట్రల్ లైటింగ్, రోడ్లు, ప్రార్థనా మందిరాలు, కులసంఘ భవనాలు నిర్మించామన్నారు. పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులే 90 శాతం ఉన్నారని, వారు ఓటేసినా భారీ మెజారిటీ వస్తుందన్నారు. కార్యకర్తలు ఆ స్థాయిలో పని చేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ చేయరు కానీ, తెలంగాణలో మాత్రం అన్నీ ఇస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 60 ఏండ్లు అరిగోసపెట్టి నేడు గ్యారంటీల పేరుతో వస్తున్న కాంగ్రెస్‌ను నమ్మొద్దన్నారు. రైతుబంధు ఇవ్వొద్దని కాంగ్రెస్.. తన వైఖరిని బయట పెట్టుకుంటున్నదని, ఆ పార్టీతో రైతులకు కరెంటు కటకటే అన్నారు. ఓట్లు వేసిన పాపానికి కర్ణాటక రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారని గుర్తుచేశారు. సమావేశంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తండాలను జీపీలుగా చేసిన

# ఘనత కేసీఆర్‌దే

- ప్రజాశీర్వాద సభలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

మాక్లూర్/ఆర్మూర్, అక్టోబర్ 27 : తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. మాక్లూర్ మండలం దుర్గానగర్ తండా, సింగంపల్లి తండా, ఏలియా నాయక్ తండాలతోపాటు ఆర్మూర్ మండలం చేపూర్, పట్టణ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రైతుబీమా, రైతుబంధు అన్నదాతలకు వరంగా మారాయని గుర్తు చేశారు. 60 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించినప్పుడు అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చేస్తామనడం సిగ్గుచేటని విమర్శించారు. బీజేపీ నాయకుల మాటలను అసలే నమ్మొద్దని హితవు పలికారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రూ. 400కే సిలిండర్ ఇస్తామన్నారు. పింఛన్లు కూడా పెంచుతామని, రైతుబంధు రూ. 16 వేలు అందిస్తామని భరోసానిచ్చారు. కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు జీవన్‌రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, సర్పంచులు పద్మావతి, అశోక్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్యం, విండో చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు రమణారావు, రంజిత్, అశోక్, లక్ష్మీనారాయణ, సాయిలు, కిషన్‌లాల్‌నాయక్, కూరపాటి రమేశ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, కరీం, గణపతినాయక్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



చేపూర్‌లో నిర్వహించిన ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న గ్రామస్తులు



ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్‌ను గజమాలతో సన్మానిస్తున్న యాదవులు

## గొల్లకుర్మ, యాదవులు

# లక్ష్మీపుత్రులు

- సబ్సిడీపై గొర్రెల పంపిణీతో ఉపాధికి ఊతం
- రేవంత్‌రెడ్డి చంద్రబాబు ఏజెంట్: బాజిరెడ్డి గోవర్ధన్
- కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సుభిక్షం : వీజీ గౌడ్

డిచ్‌పల్లి, అక్టోబర్ 27 : గొల్లకుర్మలు, యాదవులు లక్ష్మీపుత్రులని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. గొల్లకుర్మలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేసిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కులవృత్తులను పట్టించుకున్న నాథుడే లేడని, తెలంగాణ సాధించుకున్నాక సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకూ సమన్యాయం చేస్తున్నారన్నారు. మండలకేంద్రంలోని జీ-కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి గొల్లకుర్మలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే బాజిరెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తాను అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని, మీరే నా బలం, నా బలగం అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చాక విడుతల వారీగా ఆసరా పింఛన్లను రూ.5 వేలకు పెంచుతామన్నారు. కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని తెలిపారు. కేసీఆర్ చేసేదే చెబుతారని, చెప్పింది తప్పక చేసి తీరుతారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చంద్రబాబునాయుడు ఏజెంట్ అని, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

**కులవృత్తులను కాంగ్రెస్ పట్టించుకోలేదు : వీజీ గౌడ్**

బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రూరల్ ఎన్నికల ఇన్‌చార్జి వీజీ గౌడ్ మట్లాడుతూ.. కులవృత్తులను కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. వారి కల్లబొల్లి మాటలు నమ్మితే మోసపోయేది మనమేనని తెలిపారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరోమారు కేసీఆర్‌నే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మహిపాల్‌యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండు నర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజారాం యాదవ్, బీసీ నాయకుడు నరాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి లింగం యాదవ్, సిరికొండ మాజీ ఎంపీపీ మంజులా యాదవ్, భూమన్న, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలగల శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



గొల్లకుర్మ సంఘ ప్రతినిధులతో కలిసి అభివాదం చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్, వీజీ గౌడ్